**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేది : 10 నవంబర్, 2017.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : ప్రభుత్వాధికారుల్లో పెచ్చరిల్లుతున్న అవినీతి బట్ట బయలు కావాల్సిన అంశాలు – ఉన్నత స్థాయి విచారణ కోరుతూ....**

ఇటీవల అవినీతి నిరోధక శాఖ జరిపిన దాడుల్లో రాష్ట్ర దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయరాజు కూడబెట్టిన 100కోట్ల ఆస్తులు బయటపడ్డాయని మీడియాలో వార్తలు వచ్చాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆస్తులు ఉన్నట్లుగా, దేవాదాయ భూములకు 150 నిరభ్యంతర పత్రాల జారీకి సిఫార్సు చేసి ఈ ఆస్తులు కూడబెట్టారని సిబిఐ పేర్కొంది. భూమి, ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు, బంగారు, వెండి, నగదు రూపంలో కూబెట్టిన ఆస్తులు తండ్రి, భార్య, కుమారుల పేరుతో ఉన్నట్లు తేలింది.

గతంలో కూడా ఇటువంటి కొన్ని అవినీతి అనకొండల కేసులు బయట పడ్డాయి. వాటిల్లో కూడా అధికారులు ఒక్కొక్కరు రూ.500 కోట్లు చొప్పున అక్రమ ఆస్తులు కూడబెట్టినట్లు బయటపడింది. దేవాదాయశాఖ కమిషనర్‌ను అవినీతికి రారాజుగా పేర్కొన్నారు. అసలు మహారాజు ఎవరనేది ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంత స్థాయిలో అధికారుల్లో అవినీతి పెరగడానికి కారణాలేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పరిపాలనకు అవినీతికి ఉన్న సంబంధం ఏమిటి? ఎంఎల్ఎలు, ఎంపిలు వగైరా ప్రజాప్రతినిధుల పాత్ర ఏమిటో నిగ్గుతేల్చాలని ప్రజలు కోరుతున్నారు.

ఏ నగర పాలక సంస్థలో చూసినా కార్పొరేటర్ల మామూళ్ల పర్వానికి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఒకరిద్దరు ఇందుకు మినహాయింపుగా ఉంటున్నా మొత్తంమీద ప్రజలు ఎన్నుకున్న కార్పొరేటర్లే ప్రజల పాలిట పెద్ద విలన్లుగా తయారయ్యారు. తియ్యని మాటలు చెప్పి ఓట్లు కొల్లగొట్టి అందలం ఎక్కాక ప్రజా కంటకులుగా మారుతున్నారు. ప్రధానంగా ప్రజల సొంతింటి కలను అడ్డగోలు సంపాదనకు మార్గం చేసుకుంటున్నారు. కనుక అక్రమ ఆస్తులు కూడబెట్టిన అధికారుల సంఖ్యను అదుపు చేయడానికి మీరు తీసుకొనే చర్యలేమిటో ప్రకటించాలి.

అవినీతిపరులైన అధికారుల, ప్రజాప్రతినిధులలో పెచ్చరిల్లుతున్న అవినీతిని అరికట్టడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో ప్రకటించాలని కోరుతున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి